ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09.10.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలుపై తెలంగాణ హైకోర్టు ఈరోజు స్టే విధించింది.
2. హైకోర్టు తాత్కాలిక స్టే పై చట్టపరంగా, రాజ్యాంగపరంగా ప్రభుత్వం భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
3. భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో అమెరికా పరిశ్రమ భాగస్వాములు మద్దతివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
4. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈరోజు న్యూఢిల్లీలో “పొగాకు రహిత యువత ప్రచారం 3.0” ను ప్రారంభించారు.

--------------------

**HC**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 అమలుపై తెలంగాణ హైకోర్టు ఈరోజు స్టే విధించింది. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ, కోర్టు తదుపరి నోటీసు వచ్చే వరకు జీవో అమలును నిలిపివేసింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ను నిలిపివేస్తూ కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు కౌంటర్లు దాఖలు చేయాలని - ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. రెండు రోజుల పాటు కొనసాగిన విచారణలో, ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ - సుదర్శన్ రెడ్డి వాదించారు. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని - కోర్టు ఆదేశించింది, ఆ తర్వాత పిటిషనర్లు తమ అభ్యంతరాలను దాఖలు చేయడానికి రెండు వారాల సమయం ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా

వేసింది. ఇలా ఉండగా తెలంగాణలో జెడ్‌పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ ప్రక్రియ నేడు ప్రారంభమైంది. అయితే నామినేషన్ ప్రక్రియపై తుది నిర్ణయం - కోర్టు ఆదేశాలను పరిశీలించిన తర్వాత, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది.

**DESK/SDP**

------------------------

**PONNAM – HC**

స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. జిఓ నంబర్ 9పై హైకోర్టు తాత్కాలిక స్టే విధించడంపై స్పందిస్తూ మంత్రి... చట్టపరంగా, రాజ్యాంగపరంగా ప్రభుత్వం భవిష్యత్తు కార్యచరణను నిర్ణయిస్తుందని చెప్పారు. ఈ కేసు విచారణలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎందుకు భాగస్వాములు కాలేదని పొన్నం ప్రశ్నించారు.

**PN**

-------------------------

**CM - H1B**

అమెరికా నిర్ణయాలు, అనుసరించే విధానాలు సానుకూల దృక్పథంతో.. అమెరికా, భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్ 1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావం చేయటంతో పాటు అస్థిరతకు, అపార్థానికి దారి తీస్తాయన్నారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే చర్యలు - ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉంటాయన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో అమెరికా పరిశ్రమ భాగస్వాములు మద్దతివ్వాలని రేవంత్ రెడ్డి కోరారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**PN**

-------------------------

**BUS BHAVAN**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సు ఛార్జీలను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి – తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. BRS కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. తారక రామారావు, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి TSRTC మేనేజింగ్ డైరెక్టర్ - నాగిరెడ్డిని కలిసి, పెరిగిన ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. హైదరాబాద్ ప్రజలపై భారంగా మారిన పెంచిన ఛార్జీలను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. TSRTC ప్రధాన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సంస్థ ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోజు ఉదయం K తారక రామారావు, మాజీ మంత్రి హరీష్ రావులను - పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. తరువాత వారిని, పార్టీ నాయకులను - బస్ భవన్‌కు వెళ్లడానికి అనుమతించారు.

**PN**

-----------------------

**CM-ELECTION**

స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలను సమీక్షించడానికి - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు - కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, మంత్రులు, డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

**MIDDAY**

------------------------

**TOBACCO**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈరోజు న్యూఢిల్లీలో "పొగాకు రహిత యువత ప్రచారం 3.0" ను ప్రారంభించారు. 60 రోజుల ఈ జాతీయ ప్రచారం - పిల్లలు, యువతకు పొగాకు వాడకాన్ని నిరోధించడంపై అవగాహన కల్పించడం, మానేయాలనుకునే వారికి మద్దతు ఇవ్వడం, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలలో - ఆరోగ్యం, శ్రేయస్సు మన దేశ సంస్కృతిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా అనుప్రియా పటేల్ మాట్లాడుతూ... దేశాన్ని పొగాకు రహితంగా మార్చడం, యువతను పొగాకు వాడకం నుంచి రక్షించడంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

**(BYTE-అనుప్రియా పటేల్)**

**NSD**

-------------------------

**నాగర్ కర్నూల్ జిల్లా**

పొగాకు ఉత్పత్తులను వినియోగించడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యాశాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ తెలిపారు. జిల్లాలోని బిజినెపల్లి మండలం పాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్, ప్రపంచ మానసిక వారోత్సవం సందర్భంగా DMHO మాట్లాడారు.

**పీటీసీ – నాగర్ కర్నూల్**

------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

ప్రపంచ తపాల శాఖ దినోత్సవంను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తపాల శాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపాల శాఖ జిల్లా సబ్ డివిజన్ ఇన్ స్పెక్టర్ వేణు ఆకాశవాణితో మాట్లాడుతూ...

**--------- బైట్ ఇన్ స్పెక్టర్ వేణు --------**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

------------------------------

**WEATHER**

రాబోయే ఐదు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.. తెలంగాణపై నైరుతి రుతుపవనాలు సాధారణంగానే ఉన్నాయని, గత 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొన్ని ప్రదేశాలలో భారీ వర్షాలు కురిశాయని పేర్కొంది.

**PN**

-------------------

**BJP**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను - ప్రతిష్టగా తీసుకోవాలని, ఆయా గ్రామాలు, మండలాల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. కరీంనగర్, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు చెందిన బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ బండి సంజయ్... బిజెపి - ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని అన్నారు.

**PTC/KMN**

------------------------------

**కేఎస్ఆర్ పోటీలు**

రీజినల్ స్థాయి వార్షిక అటవీ శాఖ ఉద్యోగుల క్రీడా పోటీలు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్ లో ఘనంగా ముగిసాయి. రెండు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీలలో రాజన్న జోన్ పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల అధికారులు ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అథ్లెటిక్స్, క్యారం, చెస్, క్రికెట్, టాగ్ అఫ్ వార్ లాంటి మొత్తం 58 క్రీడలలో పోటీలు జరిగాయి. నిన్న రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో కరీంనగర్ జిల్లా ఫారెస్ట్ అధికారి సిహెచ్. బాలామణి ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు మెమెంటోలు అందజేశారు.

పీటీసీ, కరీంనగర్

---------------------------

| ALL INDIA RADIO : HYDERABAD<br>REGIONAL NEWS BULLETIN 9th OCT, 2025<br>SDP:HR (Released at 16:12) PAGE NO: 01 |
|---|

**CM-H1B:** Chief Minister Revanth Reddy expressed concern over United States' recent moves to increase tariffs on Indian goods and to hike the H-1B visa fee. He put forth his views during a meeting with an American delegation comprising senior U.S. business leaders, think tank representatives and philanthropic figures. The delegation, which engages in bilateral relations, investment, and policy exchange between India and the US, met the Chief Minister and IT Minister Sridhar Babu at the Dr. B.R. Ambedkar State Secretariat today. The Chief Minister said the recent decision to raise the H-1B visa fee could have an adverse impact on both sides of economies and lead to unrest and misunderstandings between the countries. The Chief Minister said the government aims to become $1 trillion economy by 2034 and $3 trillion by 2047. He requested the support of US industry partners in development of the Bharat Future City. PN 12

**BJP:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar has called upon BJP polling booth presidents in the Karimnagar Parliament constituency to take upcoming local body elections as a matter of dignity and work for the victory of BJP candidates in their respective villages and mandals. Addressing a teleconference with booth presidents and senior leaders from Karimnagar, Sircilla, and Siddipet districts, Bandi Sanjay said BJP is fully prepared for the polls and that surveys indicate a favourable trend for the party. He urged leaders seeking tickets to keep their nomination papers ready and to accept the candidates announced by

the party. He said Congress government hasn't given even a single paisa to villages and added BJP can bring development by securing funds from Centre. **PTC/KMN10**

**CM-ELECTION:** Chief Minister A Revanth Reddy today held a crucial Zoom meeting with senior Congress leaders and party functionaries to review local body election preparations. AICC in-charge Meenakshi Natarajan, TPCC President Mahesh Kumar Goud, AICC Secretary Viswanathan, ministers, DCC presidents, MPs, MLCs, MLAs, and contesting candidates participated in virtual meeting. Addressing participants, Chief Minister Revanth Reddy said Congress government was determined to move forward with election process despite challenges. Revanth directed in-charge ministers of all districts to hold meetings with key leaders and finalise candidates in line with the reservation norms. MIDDAY 9



**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next five days. The Meteorological Centre said today in its daily weather report that Southwest monsoon has been normal over Telangana Heavy rainfall occurred at isolated places in Bhadradri Kothagudem district of Telangana during the last 24 hours. Rain occurred at one or two places over the state during the same period, the report added. PN 6

**BUS BHAVAN:** The opposition Bharat Rashtra Samithi (BRS) has intensified its protest against the steep hike in bus fares by the Telangana State Road Transport Corporation (TSRTC). BRS Working President K. Taraka Rama Rao (KTR) along with senior party leaders, met TSRTC Managing Director Nagireddy and submitted a memorandum demanding an immediate withdrawal of the increased fares. He urged the Congress government to scrap the hiked fares, which have placed a significant burden on the citizens of Hyderabad. He also demanded that the government urgently resolve the TSRTC's core problems and fulfill the

promises made to its employees. Earlier in the day, K Taraka Rama Rao and former minister Harish Rao was placed under house arrest by police deployed in large numbers. Later the police allowed them and other party leaders to proceed to Bus Bhavan. Taraka Rama Rao along with senior leaders including Talasani Srinivas Yadav and Padma Rao Goud, travelled from Regimental Bazaar bus stop in Secunderabad to Bus Bhavan by bus. Later they were allowed to submit memorandum to Managing Director of the corporation. PN 15

**TOBACCO: Union** Minister of State for Health and Family Welfare Anupriya Patel today launched Tobacco Free Youth Campaign 3.0 in New Delhi today. The 60-day national campaign seeks to educate and empower children and youth to prevent the initiation of tobacco use, support those who wish to quit and promote a strong culture of health and wellness across schools and institutes of higher education. Speaking on the occasion, Ms Patel highlighted that a large part of country's youth is addicted to tobacco. She reaffirmed government's commitment to making the country tobacco free and save the youth from tobacco.**(BYTE-Patel)** During the event, the Minister also administered the 'Say No to Tobacco' pledge to the students at the event. NSD 10



**KRISHI:** Prime Minister Narendra Modi will launch PM Dhan Dhanya Krishi Yojana and Mission for Aatmanirbharta in Pulses on Saturday in New Delhi. Briefing media in New Delhi today, Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan said, country is self reliant in wheat and rice production but now, the country will also become self reliant in pulses. He stressed that area under pulses cultivation will be increased in the country. The Minister said that under PM Dhan Dhanya Krishi Yojana scheme is aimed to enhance productivity, promote crop diversification, improve irrigation and storage. NSD 8

**<u>HC:</u>** The Telangana High Court today stayed the implementation of Government Order No. 9, earmarking 42 per cent reservation for Backward Classes (BCs) in the upcoming local body elections. Issuing interim orders, the court suspended the GO's operation until further notice. The court's order effectively puts a temporary hold on the local body election schedule in the State. It has also directed both the government and the State Election Commission to file comprehensive counters before the next hearing. During the hearing, which continued for two days, Advocate General (AG) Sudarshan Reddy argued on behalf of the government. The court directed the State government to file its counter affidavit within four weeks and granted two weeks' time to the petitioners to file their objections thereafter. The next hearing in the case has been posted after six weeks. Meanwhile, the nomination process for the first phase of Zilla Parishad Territorial Constituency (ZPTC) and Mandal Parishad Territorial Constituency (MPTC) elections in Telangana commenced today. Returning officers have issued notifications marking the formal start of the process. However, the final decision on the nomination process will be decided by the State Election Commission after going through court orders. DESK/SDP 17

**WOMEN'S CRICKET:** In Women's ODI Cricket World Cup, match between India and South Africa is going is going on. The match was scheduled to start at 3 PM but due to wet field the match was delayed. The South African team has won the toss and opted to field first. According to latest reports India was ______runs in __________ over and losing __________wickets. NSD 5



**<u>PONNAM-HC:</u>** State BC Welfare Minister Ponnam Prabhakar today reaffirmed the State government's commitment to providing 42 percent reservation for

Backward Classes (BCs) in local body elections, following the High Court's interim stay on GO No. 9. In a statement, the minister said that after receiving a copy of the High Court's order, the government will decide on the future course of action both legally and constitutionally. He questioned BRS and BJP, asking why they could not be impleaded in High Court proceedings. PN

**HEADLINES**

1. Telangana High Court stays implementation of Government Order No. 9, providing 42 per cent reservation for Backward Classes (BCs) in the local body elections.
2. BC welfare minister says State government to decide on the future course of action both legally and constitutionally on the stay order.
3. Chief Minister Revanth Reddy urges US industry partners support in development of the Bharat Future City.
4. **Union** Minister of State for Health Anupriya Patel launches Tobacco Free Youth Campaign 3.0 in New Delhi today.

**ORDER**

HC – PONNAM HC – CM H1B – KRISHI -

**BREAK**

CM ELECTION – BUS BHAVAN – TOBACCO – WEATHER – WOMEN'S CRICKET – BJP – OTHER ITEMS IF ANY….